AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.30/2021/SP/TS** **Date: 01-05-2021**

# కోవిడ్ సేవ కార్యాచరణపై అఖిల భారత అధ్యక్షుల వారి సూచనలు/ఆదేశములు :

ఆత్మీయ సాయి సోదర సోదరీ మణులకు,

ప్రేమపూర్వక సాయిరాం!

మన జీవితంలో ఇంతకు ముందు ఎన్నడూ కనీ వినీ ఎరుగని పరిస్థితిని దేశం మొత్తం ఎదుర్కొంటున్నది. రెండవ దశ కోవిడ్-19 చాలా తీవ్రంగా విస్తరిస్తున్న కారణంగా, ఆసుపత్రులలో సౌకర్యాలు, మంచములు, ఆక్సీజన్, మందులు దొరకని సంకట స్థితి ఏర్పడినది. ఈ పరిస్థితిని కాస్తైనా అదుపులోకి తీసుకురావడానికి ఎక్కువ మంది వాక్సిన్ టీకా తీసుకునేలా మనం ప్రోత్సహించాలి.

ప్రభుత్వం తమ వంతు కృషి చేస్తున్ననూ, వాక్సిన్ టీకా తీసుకుంటున్న వారు తక్కువ మందే ఉన్నారు కాబట్టి ఈ విషయంలో ఏమైనా అపోహలు ఉంటే పోగొట్టి, అందరూ వాక్సిన్ టీకా తీసుకునేలా చేయడం మన కర్తవ్యంగా భావించాలి.

వాక్సిన్ టీకా తీసుకోవడం ఎంత ముఖ్యమో ప్రఖ్యాత డాక్టర్, స్వామి భక్తులు డాక్టర్ వి.మోహన్ గారు ఈ క్రింది వీడియోలో వివరిస్తున్నారు.

https://youtu.be/HFVYpR-abBU

సంస్థ సభ్యులు, దత్తత గ్రామాలలోని అందరూ, ఆ విషయానికొస్తే మీ పరిధిలోని వారందరూ వాక్సిన్ తీసుకునేలా చూడడం ఒక గొప్ప సేవగా భావించండి.

వాక్సిన్ వేసుకోవడం ఎంత ముఖ్యమో పోస్టర్లు, వీడియోలు తయారుచేసి రాష్ట్రంలో అంతటా ఈ సందేశాన్ని వ్యాప్తి చేయడం కూడా అంతే ముఖ్యం.

### అత్యవసర పరిస్థితుల్లో ఆక్సీజన్ కాన్సెంట్రేటర్ (Oxygen Concentrator) అందించు సేవ :

అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఆక్సీజన్ అందక అనేక ఇబ్బందులు పడడం మనం చూస్తున్నాం. కొన్ని సందర్భాలలో ప్రాణాపాయం వరకు వెళ్ళడం గమనించాం. అట్టి సందర్భాలలో రోగి ఆసుపత్రికి చేరి, అతనికి ఆక్సీజన్ అందుబాటులోకి వచ్చేంత వరకు **oxygen concentrator** (ఆక్సీజన్ కాన్సెంట్రేటర్) ద్వారా రోగికి ఆక్సీజన్ అందించుటకు శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, భారత దేశం ద్వారా **oxygen concentrator** (ఆక్సీజన్ కాన్సెంట్రేటర్) లు ఎక్కువ సంఖ్యలో కొనుగోలు చేసి సేవలు అందించాలని ప్రణాళికలు వేస్తున్నాం.

ఒక వ్యక్తిని బ్రతికించడం అంటే ఒక కుటుంబాన్ని నిలబెట్టినట్లే కదా.

ప్రస్తుతం ఆక్సీజన్ కాన్సెంట్రేటర్ ధర 60000/- నుండి 90000/- వరకు ఉన్నది. దీని గురించి ఇంకా వివరములు సమయానుకూలంగా తెలుపబడతాయి.

మారుమూల ట్రైబల్ ఏరియాలలో 20-40 మంచాలు గల ప్రభుత్వ ఆసుపత్రులకు పారిశ్రామిక ఆక్సీజన్ కాన్సెంట్రేటర్ (Supply of Industrial Oxygen Concentrator to PHCS with 20-40 bed hospital under Government)

ఆక్సీజన్ అందుబాటులో లేని మారుమూల ట్రైబల్ ప్రదేశాలలో 20-40 మంచాలు కల ప్రభుత్వ ఆసుపత్రులలో (ప్రైమరీ హెల్త్ సెంటర్లలో) శ్రీ సత్యసాయి సేవా సంస్థల ద్వారా 100 లీటర్ల ఆక్సీజన్ ఉత్పత్తి చేయు మిని ఆక్సీజన్ ప్లాంట్ అందించి, 10-12 అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు (intensive care unit patients) సేవలు అందించుటకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. ఈ ప్లాంట్ ధర సుమారు 12 లక్షలు. విక్రయదారులతో చర్చలు జరుగుతున్నాయి.

## సాధారణంగా తరచూ అడిగే ప్రశ్నలు (Frequently asked questions)

కోవిడ్ వైరస్ విషయంలో చేయవలసినవి, చేయకూడనివి, తీసుకోవలసిన జాగ్రత్తలు లాంటి విషయాల్లో సాధారణ ప్రజలకు గల అనేక సందేహాలకు డాక్టర్ వి.మోహన్ గారు అందించిన FAQ సమాచారాన్ని జతపరుస్తున్నాం, అందరితో పంచుకోండి.

శ్రీ సత్యసాయి కోవిడ్ సేవా సపోర్ట్ కిట్ (SRI SATHYA SAI COVID SEVA SUPPORT KIT) :

మనం సాధారణంగా ఇస్తున్న సాయి అమృత కలశం కిట్ మాదిరి, మెడికల్ నిపుణుల సలహాలతో, కొవిడ్ బారిన పడిన అర్హులైన లబ్ధిదారులకు ఈ క్రింద తెలిపిన వివరాల ప్రకారం శ్రీ సత్యసాయి కోవిడ్ సేవా సపోర్ట్ కిట్ అందించుటకు నిర్ణయించనైనది. ఈ కిట్ నెలకు సరిపడా సపోర్ట్ చేస్తుంది.

## KIT TABLE

| Sl. No. | ITEM | COST /UNIT (RS) | UNITS | TOTAL(RS) |
|---|---|---|---|---|
| 1 | SWAMI PICTURE ( WHY FEAR WHEN I AM HERE( DESIGN WILL BE GIVEN BY AIP OFFICE ) | 6.00 | 1 | 6.00 |
| 2 | VIBHUTHI PACKET | 2.00 | 1 | 2.00 |
| 3 | MASKS (WASHABLE) | 15.00 | 2 | 30.00 |
| 4 | ZINCOVIT | 100.00 PER STRIP | 2 STRIPS | 200.00 |
| 5 | VITAMIN-C | 20.00 PER STRIP | 2 STRIPS | 40.00 |
| 6 | STEAM INHALING UNIT | 100.00 | 1 | 100.00 |
| 7 | INHALER (VICKS) | 50.00 | 1 | 50.00 |
| 8 | VICKS INHALING DROPS | 150ML | 1 | 150.00 |
| 9 | DO'S AND DON'TS (PRINT MATERIAL) | 2.00 | 1 | 2.00 |
| | | TOTAL | | 580.00 |

ఈ కిట్ మారుమూల గ్రామీణ, ట్రైబల్, దత్తత గ్రామాలలోని అర్హులకు చేరునట్లు తగు చర్యలు తీసుకోవాలి. అవసరమైతే రాష్ట్ర ట్రస్టు కన్వీనరుతో మాట్లాడి ట్రస్టు సహకారం తీసుకోవచ్చు. అఖిల భారత అధ్యక్షుల వారి ఆఫీస్ నుండి వీలైనంత సహాయం ఈ విషయంలో అందించబడుతుంది.

స్థానిక టెలి మెడిసిన్ కేంద్రాలు Local Telemedicine Centers:

సమితి స్థాయిలో స్థానికంగా రక్తం / ప్లాస్మా దాతల వివరములు, ఫోనులో సలహాలు ఇవ్వగల డాక్టర్ల వివరములతో ఒక గ్రూపు తయారుచేసుకోవచ్చు. రాష్ట్ర అధ్యక్షులు తమ స్థానిక స్థితిని బట్టి వివిధ గ్రూపులను ఏర్పరచుకోవచ్చు.

## సంస్థ కేంద్రాలను/పరిసరాలను ప్రభుత్వ కోవిడ్ వాక్సినేషన్ కేంద్రాలుగా వాడుకోవడం :

రాబోవు కాలాల్లో ప్రభుత్వం తరఫున మరిన్ని వాక్సినేషన్ కేంద్రాల నిర్వహణకు మరికొన్ని కేంద్రాలు/స్థలం ప్రభుత్వం వారికి అవసరమయ్యే పరిస్థితి రావచ్చు.

జాతీయ అవసరం కాబట్టి, ఒకవేళ ప్రభుత్వం వారికి అవసరమైతే శ్రీ సత్యసాయి విద్యా సంస్థలు, సమితి కేంద్రాల లాంటి వాటిని కోవిడ్ సంబంధిత అవసరాలకు ఉపయోగించుటకు ఇవ్వవచ్చు. అయితే మనం కేవలం స్థలం మాత్రమే ఇస్తున్నాం, రోగి ట్రీట్మెంట్ బాధ్యత పూర్తి ప్రభుత్వానిదే అని గుర్తుంచుకోవాలి. పూర్తి వాక్సినేషన్ వేసుకున్న సేవాదళ్ సభ్యులు కోవిడ్ నియమ నిబంధనలు పాటిస్తూ, క్రమశిక్షణ పాటించేలా చూడడం, స్వామివారి ఫోటో, విభూతి అందించడం లాంటి సేవలు చేయవచ్చు. తమ ఆరోగ్యానికి సంబంధించి అన్ని జాగ్రత్తలు తప్పక పాటించగలిగిన వారు మాత్రమే ఈ సేవలు నిర్వహించాలి.

స్థానికంగా ఉన్న ఆసుపత్రుల, డాక్టర్ల వివరములు, ఆక్సిజన్ అందించు వారి వివరములు, ఆన్ లైన్ హెల్ప్ లైన్ నంబర్ల... లాంటి డేటా ప్రతి సమితి సిద్ధం చేసుకొని అవసరమైన వారికి అందించవలెను. పెద్ద సమితీలు వీలును బట్టి కొద్ది పరిమాణంలో ఆక్సిజన్ నిలువలు ఉంచుకొని అత్యవసరమైన వారి సేవకు వినియోగించవచ్చు.

అందరూ వాక్సినేషన్ చేసుకోవాలని, కోవిడ్ సంబంధిత ఇతర జాగ్రత్తలు వివరిస్తూ ముఖ్య కూడళ్లలో సందేశాలు అగుపించే బోర్డులు ప్రదర్శించడం ఒక సేవగా చేయవలెను.

## సామూహిక ప్రార్థనలు :

అధ్యాత్మిక సాధనలో భాగంగా, అందరం చేస్తున్న కార్యక్రమాలు కొనసాగిస్తూనే దేశ వ్యాప్తంగా రాత్రి 9 గంటల నుండి 9:15 నిమిషాల వరకు గాయత్రీ మంత్రాన్ని ( ఓం భూర్భువస్సువః...) జపిస్తూ, మానవాళిని రక్షించి విపత్కర పరిస్థితిని దూరం చేయమని స్వామివారిని మనస్పూర్తిగా ప్రార్థిద్దాం.

భగవాన్ బాబావారి విభూతి ఒక పెద్ద రక్షా కవచం కనుక బాధితులు అందరికీ, ముఖ్యంగా, నమ్మకం ఉన్నవారికి, స్వామి భక్తులకు తప్పక అందచేసే సేవలో పాల్గొందాం.

**కమ్యూనిటీ వంటశాలల ద్వార నారాయణ సేవ :**

అవసరమైన చోట, అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటూ, అర్హులైన నారాయణులకు ఆహారం లేదా దినుసులు అందించవచ్చు. అయితే మన సేవాదళ్ సభ్యుల ఆరోగ్యం, అన్ని జాగ్రత్తలు తీసుకోవడం అతి ముఖ్యమని వేరే చెప్పవలసిన అవసరం లేదు.

***ముఖ్య గమనిక : అఖిల భారత అధ్యక్షుల వారు అందించిన పై సూచనలు, ఆదేశములు అమలు చేయుటలో ఈ క్రింది రెండు ముఖ్య విషయములు పాటించవలెను.***

1. **ప్రతి సేవా కార్యక్రమము జిల్లా అధ్యక్షుల వారి అనుమతితో, వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరగవలెను.**
2. **ఈ సేవలకు, సాధ్యమైనంత వరకు, మన సంస్థలోని సభ్యుల నుండి మాత్రమే అన్ని వనరులను సమకూర్చుకోవలెను. ఎట్టి పరిస్థితులలో అన్యుల వద్దనుండి యాచించరాదు. అయితే అందిన అన్ని వనరులను స్వీకరించుట, ఉపయోగించుట పూర్తిగా రాష్ట్ర శ్రీ సత్యసాయి ట్రస్టు ద్వారా మాత్రమే జరగవలెను. (అఖిల భారత అధ్యక్షుల వారు ఆర్థిక క్రమశిక్షణ పై ఇంతకు పూర్వం ఇచ్చిన అదేశములు SP-TS/Circular No.33 Dated: 04-11-2020 ద్వారా మీకు అందించబడినవి).**

ప్రేమతో,

సదా సాయి సేవలో,

పి.వెంకట్రావ్